క్లుప్తంగా

ఎస్సారెస్పీ కాల్వ పరిశీలన



డోర్నకల్: మండలంలోని పెరుమాళ్లసంకీస కాంపెల్లి మార్గంలో కాంపెల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎస్సారెస్పీ కాల్వను బుధవారం ఎస్సారెస్పీ అధికారులు పరిశీలించారు. సంకీస పరిధిలోని రెడ్డి చెరువుకు ఎగువ ప్రాంతంలోని వర్షపు నీరు రాకపోవడంతో ఎస్సారెస్పీ కాల్వకు తూము ఏర్పాటు చేసి రెడ్డి చెరువుకు ఎస్సారెస్పీ నీటిని తరలించాలని గ్రామానికి చెందిన మారెడ్డి నాగేందర్‌రెడ్డితోపాటు రైతులు కోరడంతో డీఈ భద్రు, ఏఈఈ కిషన్‌నాయక్ కాంపెల్లి క్రాస్‌రోడ్డులోని కాలువతోపాటు రెడ్డి చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

దంతాలపల్లి: త్వరలో జరిగే ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీపీటీయూ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు మట్టపల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి, ప్రభుత్వంతో ఒప్పించి, విద్యారక్షణకు అనేక జీఓలు రవీందర్ తీసుకువచ్చాడని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, వీరభద్రంగౌడ్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

30క్వింటాళ్ల నల్లబెల్లం సీజ్

దంతాలపల్లి: 30క్వింటాళ్ల బెల్లం, క్వింటా పటిక సీజ్ చేసిన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై పిల్లల రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఓ వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం కనిపించిందన్నారు. డ్రైవర్‌ను విచారణ చేయగా చిత్తూరు జిల్లా నుంచి జిల్లాలో పలు గ్రామాలకు బెల్లం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వాహనం సీజ్ చేసి వాహన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శబరిమలకు అయ్యప్ప మాలధారులు



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని సోమ్లతండా గ్రామం నుంచి 26మంది అయ్యప్పస్వామి దీక్ష స్వీకరించిన స్వాములు బుధవారం ఇరుముడులు ధరించి శబరిమలకు బయలుదేరారు. అయ్యప్పస్వామి దీక్ష స్వీకరించిన స్వాములు స్థానిక ఆంజనేయ స్వామివారి దేవాలయం వద్ద పూజలు చేసి అయ్యప్ప నామస్మరణతో సందడిగా తరలివెళ్లారు. కార్యక్రమంలో గురుస్వామి అజ్మీర శ్రీరాం, ఎమ్మెల్యే మురళీనాయక్ సతీమణి డాక్టర్ ఉమా, మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, పర్వతగిరి మాజీ ఎంపీటీసీ భూక్య రాంచందర్, భూక్య దళ్ సింగ్, ధరంసోత్ నారాయణసింగ్, రజిత పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం

డోర్నకల్: పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు అండగా ఉంటామని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డోర్నకల్ సీడీపీఓ డి.లక్ష్మి తెలిపారు. డోర్నకల్ ప్రాజెక్ట్ పరిధిలోని ఐదుగురు అంగన్‌వాడీ కార్యకర్తలు, 29మంది ఆయాలు పదవీ విరమణ పొందగా స్థానిక జైన్‌భవన్‌లో బుధవారం జరిగిన ప్రాజెక్ట్ స్థాయి సమావేశంలో సీడీపీఓ వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ సైంటిస్ట్ రాంబాబు, సూపర్‌వైజర్లు సుగుణ, రేఖాబాయి, శారద, అమన్‌రాజా, ఉషారాణి పాల్గొన్నారు.

ఘనంగా బోనాల వేడుకలు



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపన మూడో వార్షికోత్సవం సందర్భంగా ముత్యాలమ్మ బోనాల వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మేళతాళాల నడుమ మహిళలు బోనాలను ఎత్తుకుని బయలుదేరారు. అమ్మవారికి బోనాలను సమర్పించి, మొక్కులను చెల్లించుకున్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు..!

- రోడ్డు మరమ్మతులు మరిచిన అధికారులు
- పొంచి ఉన్న ప్రమాదం



కురవి-మొగిలిచర్ల మార్గంలో రోడ్డు పక్కన ఏర్పడిన పెద్ద గొయ్యి

కురవి: మండల కేంద్రం శివారు ముత్యాలమ్మ గుడి సమీపంలో కురవి-మొగిలిచర్ల వెళ్లే మార్గంలో రోడ్డు అంచు పూర్తిగా ధ్వంసం అయింది. ఈ మార్గంలో ప్రయాణం చేసే ప్రయాణికులు, ద్విచక్రవాహనదారులు, రైతులు ధ్వంసమైన రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదమరిచి ప్రయాణిస్తే అంతే సంగతులు. రోడ్డు పక్కన ఏర్పడిన భారీ గుంతలో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. రెండు మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు ముత్యాలమ్మ చెరువు నుంచి వచ్చిన వరదతోపాటు వర్షానికి రోడ్డు ధ్వంసం అయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సంబంధిత శాఖ అధికారులు పట్టించుకున్న పాపానపోవడంలేదు. కల్వర్టు పక్కనే పెద్ద గొయ్యిలా మారిన ఈ ప్రాంతంలో రాత్రి సమయంలో ఈ మార్గంలో ప్రయాణం చేసే వ్యక్తులు, పంటచేలకు వెళ్లే రైతులకు ఇబ్బంది ఏర్పడుతోంది. అధికారులు గతంలో వరదతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించినప్పటికీ ఈ రహదారి గురించి పట్టించుకున్న పాపానపోవడంలేదని ప్రజలు అంటున్నారు. చెరువు కింద రోడ్డు సైతం ధ్వంసం కావడంతో కురవికి చెందిన పురోహితుడు బుక్క వీరన్న సొంత ఖర్చుతో మొరం పోయించి చదును చేశాడు. అధికారులు మాత్రం పట్టించుకోలేదని జనం చర్చించుకుంటున్నారు. ప్రమాదాలు జరగకముందే రోడ్డుకు మరమ్మతు చేయడంతోపాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి



ముత్యాలమ్మ చెరువు కింద మొగిలిచర్ల వెళ్లే మార్గంలో దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయాలి. మొగిలిచర్ల, రేకుల తండా, రాంచంద్రాపురం వైపు రైతుల పంట చేలున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా ఈరోడ్డుపై వెళ్తుంటారు. వాహనాలపై వచ్చే సమయంలో కనిపించక గుంతలో పడే ప్రమాదం ఉంది. ప్రజలు ప్రమాదంలో పడకముందే అధికారులు రోడ్డుకు మరమ్మలు చేయాలి.

– బెడద వీరన్న, రైతు, కురవి

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

- సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సోమయ్య



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న సోమయ్య



గార్ల: సర్వే నిర్వహిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఎం పని చేస్తుందని పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అన్నారు. ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బుధవారం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించకుంటే మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రావుల రాజు, చాగంటి భాగ్యమ్మ, గాడిపెల్లి ప్రమీల, గుగులోత్ భద్రమ్మ, వాంకుడోత్ రమాదేవి పాల్గొన్నారు.

గార్ల: ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే ఎంతో దోహదపడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటింటి సర్వేను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్వేలో మండల కార్యదర్శి అలువాల సత్యవతి, పెద్దవెంకటేశ్వర్లు, నాగమణి, అలువాల రామకృష్ణ, కొండయ్య, నరేష్, బాలా, వీరభద్రం, సీతారం, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: బయ్యారం మేజర్ పంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, మధు, వెంకన్న, యాకూబ్, పురుషోత్తం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: ప్రజల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం నాయకులు అన్నారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో బుధవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లను అర్హులకే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాస్, మేకల వీరభద్రం, నాగరాజు, వెంకన్న,లక్ష్మి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి

- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



మాట్లాడుతున్న సంజీవరెడ్డి

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.80కోట్ల నిధులతో కేసముద్రం మండలాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేపడుతుందని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసముద్రం మున్సిపాలిటీ ఏర్పాటుకు 5గ్రామాల ప్రజలు, అన్ని పార్టీల నాయకులు సహకరించడం అభినందనీయమన్నారు. ఇప్పటికే కేసముద్రంస్టేషన్ బైపాస్‌లో రోడ్ల విస్తరణ పనులు నడుస్తున్నాయని, త్వరలో కేసముద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులు, కల్వలలో 130 కేవీ, కేసముద్రంవిలేజ్, ఉప్పరపల్లి గ్రామాల్లో 33 కేవీ నూతన సబ్‌స్టేషన్‌ల ఏర్పాట్ల పనులు ప్రారంభం అవుతాయన్నారు. అదే విధంగా 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు కానుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, దస్రూనాయక్, వెంకన్న, దయాకర్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

- ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రు



మాట్లాడుతున్న సక్రు

గార్ల: ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి, లేనిపోని షరతులు విధించి సగం మంది లబ్ధిదారులకు మాత్రమే పథకాలు అమలు చేస్తుందని ఆరోపించారు. రూ.2లక్షలకు పైన రుణం తీసుకున్న రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు వీరభద్రం, మంగీలాల్, సీహెచ్ గణేష్, భద్రాజీ, తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర: పాలకుర్తి నియోజకవర్గ అధైర్యపడొద్దని.. ఏ ఆపద వచ్చిన అన్ని విధాలా ఆదుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ కేశబోయిన రామరాజు అనారోగ్యంతో ఇటీవల చికిత్స పొంది తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బుధవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరమైన సమస్యలు ఏమైన ఉంటే తమకు తెలియాజేయాలని చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం తనవంతు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరాం సంజయ్, సుధీర్ పాల్గొన్నారు.

జనరల్ బోగీల పెంపు పేదలకు మేలు



అశోక్‌ను సన్మానిస్తున్న నాయకులు

కురవి: ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల పెంపు కోసం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టిన ఉద్యమకారుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్‌ను సాధన సమితి, శ్రీ వీరభద్రస్వామి టెక్స్‌టైల్ మ్యానుఫాక్చరర్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ బాధ్యుడు మచ్చ వీరన్న మాట్లాడుతూ.. కేంద్రం ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మరో రెండు బోగీలు పెంచేందుకు నిర్ణయం తీసుకోవడంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారుడిని సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు వెంకన్న, బీఎస్‌రెడ్డి, సురేష్, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ ఓటీ పాయింట్‌కు బీటలు



ఓటీ పాయింట్‌కు బీటలు

కేసముద్రం: ఎస్సారెస్పీ ఉపకాల్వ (డీబీఎం14/ఎల్) ఓటీ పాయింట్(డిస్ట్రిబ్యూటరీ) వద్ద సీసీ నిర్మాణానికి బీటలు ఏర్పడి కుంగుతున్న సంఘటన మండలంలోని అమీనాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సారెస్పీ కల్వ డీబీఎం48 నుంచి, వెళ్లిన డీబీఎం14/ఎల్ ఉపకాల్వకు అమీనాపురం గ్రామ చెరువును నింపడానికి ఓటీ పాయింట్ ఏర్పాటు చేశారు. అయితే కొద్దిరోజుల క్రితం ఓటి పాయింట్ వద్ద మట్టి కుంగిపోతుండటంతో సీసీ నిర్మాణానికి బీటలు ఏర్పడ్డాయి. అధికారులు మరమ్మతులు చేయించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ఆత్మహత్యాయత్నం.. కాపాడిన పోలీసులు

నర్సింహులపేట: మండలంలోని జయపురం గ్రామానికి చెందిన మధుకర్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తిని కాపాడినట్లు ఎస్సై మాలోతు సురేష్ తెలిపారు. మధుకర్ బుధవారం ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో 100కు కాల్ చేశారు. వెంటనే పోలీసుల మధుకర్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అతడిని పట్టుకొని కుటుంబసభ్యులకు అప్పజెప్పారు. ఎస్సై సురేష్‌ను, బ్లూకోల్ట్స్ పోలీస్ విజయ్‌ని గ్రామస్తులు అభినందించారు.

క్రీడలతో శారీరక మానసికోల్లాసం

- మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి



గార్ల: పోటీలను ప్రారంభిస్తున్న మండల అధికారులు



మరిపెడ: విజేతలతో పీడీలు, ఉపాధ్యాయులు

మహబూబాబాద్ అర్బన్: క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవం సందర్భంగా మున్సిపల్‌స్థాయి క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా యువజన క్రీడల శాఖఅధికారి జ్యోతి, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రావు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎస్సై మహమ్మద్ అలీం హుస్సేన్, వార్డు కౌన్సిలర్లు దండెబోయిన వెంకన్న, బానోత్ హరిసింగ్, పీడీలు చాంప్లనాయక్, పుష్పలీల పాల్గొన్నారు.

గార్ల: క్రీడలతో శారీరక మానసికోల్లాసంతోపాటు యువకుల్లో దేహదారుఢ్యం పెంపొందుతుందని తహసీల్దార్ కె.రవీందర్, ఎంపీడీఓ మంగమ్మ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిగూడెం మినీ స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, శివాజీచౌహాన్, ఎంఈఓ వీరభద్రం,భూక్యా నాగేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ బి.అశోక్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: సీఎం కప్ క్రీడాపోటీలను బుధవారం తహసీల్దార్ కోడిచింతల రాజు, ఎంపీడీఓ బాలరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీ అయిలయ్య, ఎంపీఓ పద్మ, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెచ్‌ఎంలు రవి, జీవన్, పీటీలు హిమామ్ పాల్గొన్నారు.

మరిపెడ: మరిపెడ జెడ్పీహైస్కూల్‌లో ప్రారంభం అయిన మండలస్థాయి సీఎం కప్ క్రీడలు బుధవారంతో ముగిసాయి. గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 16నుంచి జిల్లా కేంద్రంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ గాదే అనితాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అనంతరావు, బయగాని రామ్మోహన్, పీడీలు రాజకుమారి, రవిందర్, శ్రీకాంత్, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక బ్రిలియంట్ పాఠశాల మైదానంలో బుధవారం సీఎం కప్ క్రీడాపోటీలు సందడిగా సాగాయి. రెండోరోజు మండల క్రీడాధికారి రవికుమార్ ఆధ్వర్యంలో బ్రిలియంట్ స్కూల్ మైదానంతోపాటు బిషప్‌గ్రౌండ్ క్రీడా పోటీలను నిర్వహించారు.

ముగిసిన క్రీడలు

చిన్నగూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడా ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్రీడాపోటీలు బుధవారం ముగిశాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నాగేశ్వర్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు జక్కి నాగేశ్వర్, సునీత, యాకూబ్‌పాషా, నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఒకరిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: ఓ హాస్టల్‌లోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థులను కొట్టి, అసభ్యకర పదజాలంతో దూషించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశామని రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి బుధవారం తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో గల ఎస్టీ హాస్టల్‌లోకి సోహెల్ అనే వ్యక్తి మంగళవారం రాత్రి 11:30 గంటల సమయంలో అక్రమంగా ప్రవేశించి ముగ్గురు విద్యార్థులను తిట్టి, అసభ్యకర పదజాలంతో దూషించాడన్నారు. హాస్టల్ వార్డెన్ యాకూబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

టై, బెల్టుల పంపిణీ

మరిపెడ: మండలంలోని చిల్లంచర్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాడు స్ఫూర్తి ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తెలు సమితి నెబ్రాస్కాయూ సహకారంతో విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంపతయ్య, సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, శ్రీశైలం, నరహరి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అధికారులకు సహకరించాలి

గార్ల: పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామారావు బుధవారం కోరారు. సర్వేకు వచ్చిన అధికారులకు ఇంటి స్థలం కాగితాలు, ఇంటి పన్ను రసీదు, తదితర పత్రాలు చూపించాలని సూచించారు.

సన్మానం

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు నిరంజన్, లక్ష్మీ, మేరీలకు బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ రూపారాణి, హెచ్‌ఎం భాస్కర్, కార్యదర్శి వాణి, ఉపాధ్యాయుడు నవీన్, కారోబార్ అఖిల్ పాల్గొన్నారు.

రాద్ధాంతం చేయడం మానుకోవాలి

గంగారం: బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ తల్లి దొరల గడిలో తల్లడిల్లిందని కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత తెలంగాణ తల్లికి కొత్త రూపం తీసుకొచ్చామని గంగారం మాజీ ఎంపీపీ సువర్ణ పాక సరోజన జగ్గారావు అన్నారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. బహుజనులకు ప్రతిరూపంగా విగ్రహం తీసుకొచ్చామని, దీనిపై కొందరు రాద్ధాంతం చేయడం మానుకోవాలన్నారు.

108 వాహనం ప్రారంభం



గంగారం: జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా మండలానికి నూతనంగా 108ను ప్రభుత్వం మంజూరు చేసింది. బుధవారం గంగారం ప్రాథమిక వైద్యాధికారి ప్రత్యూష వాహనాన్ని ప్రారంభించారు.

కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

కురవి: డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడిన భాషను వక్రీకరించి సోషల్‌మీడియాలో ట్రోల్ చేసిన అంశంపై బుధవారం కురవి మండల కాంగ్రెస్ నాయకులు కురవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్‌రావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిన్నం గణేష్, బాలగాని శ్రీనివాస్, బాదె వీరభద్రం, బండి మల్లయ్య పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

డోర్నకల్: నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అమ్మపాలెం గ్రామంలోనే ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు కాపరబోయి సత్యనారాయణ డిమాండ్ చేశాడు. అమ్మపాలెం గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి ఇక్కడే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు సత్యనారాయణ తెలిపారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలి

దంతాలపల్లి: మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారి ప్రవీణ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13న మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

కురవి: సీఎంఆర్‌ఎఫ్ పథకం నిరుపేదలకు వరం అని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. బుధవారం సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో దారం కిషన్‌రావుతోపాటు పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, నాయకులు బుడిగె లక్ష్మయ్య, బోడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పల్టీకొట్టిన లారీ



గూడూరు: మండలంలోని జగన్నాయకులగూడెం సమీప జాతీయ రహదారి వద్దకు బుధవారం ఉదయం తెల్లవారుజామున 4గంటలకు చేరుకున్న ఓ లారీ ప్రమాదవశాత్తు పల్టీకొట్టి పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

సమావేశాలను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 26, 27 తేదీల్లో మానుకోట జిల్లా కేంద్రంలోని జరగనున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో బుధవారం రాష్ట్ర కమిటీ సమావేశాల వాల్‌పోస్టర్లను ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పట్ల మధు, కోకన్వీనర్ గుగులోత్ సూర్యప్రకాష్, జిల్లా నాయకులు సింహాద్రి, వీరన్న, మహేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.